విశాలాంధ్ర నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు, శనివారం 08, జూన్ 2024

నిధులు విదల్చని ప్రభుత్వం..సచివాలయాల పనులు సాగేదెలా..!

ఏళ్లు గడుస్తున్నా పూర్తికాని భవన నిర్మాణ పనులు

విశాలాంధ్ర-చాగలమర్రి : మండల పరిధిలోని గొడిగ నూరు,శెట్టివీడు, పెద్దవంగలి, మల్లే వేముల, చిన్నవంగలి గ్రామాల్లో సచివాలయ భవన పనులు ఆగిపోయాయి. భవన నిర్మాణాలకు పిల్లర్లు వేసి పనులు చేయ కుండా వదిలేశారు. ఐదేళ్లు గడిచినా సచివాలయ పనులు అసంపూర్తిగా ఉండటంతో సంబంధిత శాఖ అధికారులు, సచివాలయ ఉద్యోగులు గ్రామ పంచాయతీ కార్యాలయంలోనే విధులు నిర్వహించాల్సి వస్తోంది. భవన నిర్మాణ పనులు దక్కించుకున్న కాంట్రాక్టర్ సకాలంలో నిధులు చెల్లించక పోవడంతో పనులు మధ్యలోనే నిలిపి వేశారు. శెట్టివీడు, గొడిగనూరు గ్రామాల్లో పిల్లర్లు వేసి పనులు చేయకుండా అసంపూర్తిగా వదిలేశారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రజా సమస్యలు పరిష్కరించేందుకు సచివాలయాలు నిర్మిస్తామంటూ ప్రచార ఆర్భాటాలు తప్పా పనులు ముందుకు సాగలేదన్న విమర్శలు ఉన్నాయి. ముందుగా పెట్టుబడి పెట్టి నిర్మాణ పనులు చేపట్టిన పలువురు కాంట్రాక్టర్లకు సకాలంలో బిల్లులు అందక లబోదిబోమంటున్నారు.

సార్వత్రిక ఎన్నికల విజయంలో ప్రతిఒక్కరి పాత్రఉంది - జిల్లా కలెక్టర్ డా.కె. శ్రీనివాసులు

విశాలాంధ్ర-నంద్యాల: జిల్లాలో సార్వత్రిక ఎన్నికల ప్రక్రియ విజయవంతంలో ప్రతిఒక్కరి పాత్ర ఉందని అందుకు సహరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు జిల్లా కలెక్టర్ డా.కె. శ్రీనివాసులు శుక్రవారం తెలిపారు. నూతనంగా ఏర్పాటైన జిల్లా అయినప్పటికీ, తగినంత సమర్థవంత సిబ్బంది కొరత ఉన్నప్పటికీ, గత అనుభవం లేకపోయినా సరే సార్వత్రిక ఎన్నికల పోలింగ్, కౌంటింగ్ ప్రక్రియలను విజయవంతంగా ముగించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలుపుతున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఎన్నికల సజావు నిర్వహణకు సహకరించిన ప్రజలు, జిల్లా అధికారులు, ఎన్నికల సిబ్బంది, పోలీసు అధికారులు, మీడియా మిత్రులు, ఎన్నికల పరిశీలకులు, ఎన్నికలలో పోటీ చేసిన అభ్యర్థులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు తదితరులందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. ఫిబ్రవరి మాసం నుండి మరీ ముఖ్యంగా ఎన్నికల షెడ్యూల్ విడుదలైన మార్చి 16వ తేదీ నుండి జూన్ 4 న ఓట్ల లెక్కింపు ప్రక్రియ పూర్తయ్యే వరకు ఎన్నికల నిర్వహణలో వివిధ శాఖల అధికారుల సహాయ సహకారాలు, భాగస్వామ్యం మరువలేనిదన్నారు. కౌంటింగ్ ప్రక్రియ సజావుగా, ప్రశాంతంగా, నిష్పక్షపాతంగా, పారదర్శకంగా నిర్వహించడంలో సహకరించిన ప్రతి ఒక్కరికి అభినందనలు తెలిపారు. అన్ని శాఖల అధికారులు సమన్వయం చేసుకొని, సమిష్టి కృషితో ఎన్నికలను పారదర్శకంగా పూర్తి చేయడం జరిగిందన్నారు. జిల్లాలో శాంతిభద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా, హింసాత్మక సంఘటనలు చోటు చేసుకోకుండా ప్రశాంత వాతావరణంలో కౌంటింగ్ నిర్వహించడం చాలా సంతోషకరమన్నారు. గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు సిబ్బంది, అధికారులు పోలీస్ అధికారులతో సమన్వయం చేసుకొని ఎన్నికల ప్రక్రియ విజయవంతంగా ముగించామన్నారు. ప్రజాస్వామ్య పండుగను జిల్లాలో ఎంతో విజయవంతంగా నిర్వహించడంతో పాటు ఎటువంటి విమర్శలకు ఆస్కారం లేకుండా ఎన్నికల ప్రక్రియ విజయవంతంగా నిర్వహించడం జరిగిందన్నారు. ఎన్నికల నేపథ్యంలో శాంతి భద్రతల పరిరక్షణకు పోలీస్ యంత్రాంగం అవిరళ కృషిచేసిందని అభినందించారు. ఎన్నికల ప్రక్రియను ప్రశాంతంగా నిర్వహించడంలో సహకరించిన రాజకీయ పక్షాల ప్రతినిధులు, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

ఎన్ఎండి ఫరూక్ ను సత్కరించిన వైద్యబృందం

ఆయుష్ యోగా ఆధ్వర్యంలో..

విశాలాంధ్ర-నంద్యాల : నంద్యాల ఎమ్మెల్యేగా ఘన విజయం సాధించిన ఎన్ఎండి ఫరూక్‌ను ఐఎంఏ నంద్యాల సభ్యులు ఘనంగా సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు, పార్టీ నాయకులు డా.రవికృష్ణ, టీడీపీ పార్లమెంట్ వైద్యుల విభాగం అధ్యక్షులు డా.మధుసూదన్‌రెడ్డి, వైద్య విధాన పరిషత్ జిల్లా కో-ఆర్డినేటర్ డా. జఫరుల్లా, ఐఎంఏ నంద్యాల కార్యదర్శి డా.పనిల్, సీనియర్ వైద్యులు తది తరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఫరూక్ మాట్లాడుతూ నంద్యాల వైద్యులు మంచి నైపుణ్యంతో వైద్యాన్ని అందిస్తున్నారని, మంచి సేవాభావం కలిగి ఉన్నారని అభినందించారు. డా.రవికృష్ణ మాట్లాడుతూ ఐఎంఏ వైద్య సమావేశాల కోసం, ఆరోగ్య శిబిరాల నిర్వహణ కోసం భవనాన్ని కట్టి దానికి స్థలం కేటాయించమని విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్యే ఫరూక్ స్పందిస్తూ అధికారులతో చర్చించి స్థలం కేటాయించడానికి సహకరిస్తామని హామీ ఇచ్చారు.

ఆయుష్ యోగా కేంద్రం ఆధ్వర్యంలో ఆయుష్‌యోగ గురువు ఆనంద్ గురూజీ ఆధ్వర్యంలో స్థానిక టీడీపీ కార్యాలయంలో ఎమ్మెల్యే ఫరూక్ ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అభినందన సభలో టీడీపీ నాయకులు, కౌన్సిలర్ శ్యాంసుందర్ లాల్, మాజీ కౌన్సిలర్ హరినాథ్, న్యాయవాది అడ్డగాళ్ల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు. ఎమ్మెల్యే ఫరూక్ మాట్లాడుతూ తనకు మద్దతిచ్చిన ఆనంద్ గురూజీ, కౌన్సిలర్ శ్యామ్‌సుందర్‌లాల్‌లకు ధన్య వాదాలు తెలిపారు. కేక్‌కట్ చేశారు. ఆనంద్ గురూజీ సతీమణి సులోచన, యోగాసభ్యులు వసుమతి, నాగరాజు, ఆంజనేయులు, శీను, రాము, టీచర్ జ్యోతి, పద్మ పాల్గొన్నారు.

రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో శిక్షణ తరగతులు

విశాలాంధ్ర-ఆళ్లగడ్డ : పట్టణంలోని కె.వి సుబ్బారెడ్డి డిగ్రీ కళాశాలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యావృద్ధి సంస్థ ఆధ్వర్యంలో (అమెజాన్ వెబ్‌సర్వీసెస్) శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ శిక్షణలో 15 రోజులపాటు 45 మంది విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు. ఈసందర్భంగా జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారి ప్రతాప రెడ్డి కోర్సు యొక్క ప్రాముఖ్యత మరియు ఉద్యోగాల అవకాశాల గురించి అవగాహన కల్పించారు. శిక్షణలో పాల్గొన్న విద్యార్థులకు సర్టిఫికెట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ శ్రీనాథరెడ్డి, దేశ్ పాండే ఫౌండేషన్ మేనేజర్ ఉమాదేవి మరియు ఏపీ ఎస్ఎస్డిసి సిబ్బంది పాల్గొన్నారు.

దాడుల్లో పట్టుబడిన గంజాయి ధ్వంసం

విశాలాంధ్ర-నంద్యాల : జిల్లా ఎస్పీ కె.రఘువీర్‌రెడ్డి ఆదేశాల మేరకు నంద్యాల జిల్లాలో నాలుగు సబ్ డివిజన్‌లలోని వివిధ పోలీస్ స్టేషన్‌ల్లో పట్టుబడిన 39.223 కిలోల గంజాయిని శుక్రవారం అయ్యలూరి మెట్టకు సమీపంలోని విజయపాల డైరీ ఎదురుగా గల ఖాళీ ప్రదేశంలో గంజాయిని ధ్వంసం చేయడం జరిగింది. పట్టుబడిన గంజాయి దాదాపు రూ.4,70,676 లు ఉంటుందని డిసిఆర్ బి ఇన్స్పెక్టర్ జయరాములు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై రామనాద్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

ఫరూక్ విజయం ప్రజలకు అంకితం

విశాలాంధ్ర-నంద్యాల : ఎమ్మెల్యేగా ఎన్ఎండి ఫరూక్‌ను భారీ మెజారిటీతో గెలిపించినందుకు నియోజకవర్గ ప్రజలకు, అభిమానులకు, కార్యకర్తలకు, శ్రేయోభిలాషులకు పేరుపేరునా ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నానని జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ పేర్కొన్నారు. ఈ విజయం ప్రజలకు అంకితమన్నారు. ఈ సందర్భంగా పార్టీ కార్యాలయంలో జనసేన నాయకులు సుధాకర్, రవి ఆధ్వర్యంలో ఫిరోజ్ మీడియా సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఫిరోజ్ మాట్లాడుతూ కూటమి అభ్యర్థుల గెలుపుకు కృషిచేసిన జనసేన, జన సైనికులు,బిజెపి నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల కష్టాలు తీర్చే నాయకుడులా పనిచేస్తామన్నారు. నియోజకవర్గ సమస్యలపై దృష్టి సారించి వాటిని తీర్చేలా ముందుకు సాగుతామని తెలిపారు.

టీడీపీ రాష్ట్ర కార్యదర్శి తులసిరెడ్డికి..

నంద్యాల ఎమ్మెల్యేగా ఫరూక్, ఎంపీగా శబరిని గెలిపించడంలో అన్ని తానై, అన్ని వర్గాల ప్రజలతో సమావేశాలు నిర్వహించి, ప్రచారాల్లో పాల్గొని అత్యధిక మెజార్టీతో గెలిపించిన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి తులసిరెడ్డికి డిజేబుల్డ్ రైట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఏపీ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించి, సన్మానించారు.కార్యక్రమంలో డిజేబుల్డ్ రైట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఏపీ వ్యవస్థాపక అధ్యక్షులు డీపీ మస్తాన్‌వలి, నాయకులు ఎల్లయ్య, కిరణ్, జహీరుద్దీన్, ఖాదర్‌బాష, యూసుఫ్, నబిరసూల్, జమాల్‌లు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే ఫరూక్‌కు మంత్రి పదవిని కేటాయించాలి

నంద్యాల ఎమ్మెల్యే ఫరూక్‌కు మంత్రి పదవిని కేటాయించాలని రాష్ట్ర ఎస్టీ సెల్ టీడీపీ అధికార ప్రతినిధి స్వామి నాయక్ పేర్కొన్నారు. నంద్యాలలోని స్థానిక కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో దుమావత్ స్వామినాయక్ మాట్లా డుతూ రెండు దశాబ్ధాల తర్వాత నంద్యాల అసెంబ్లీ నుండి ప్రత్యక్ష ఎన్నికల్లో అఖండ మెజార్టీతో గెలుపొందిన ఎన్ఎండి ఫారుక్ పార్టీ ఆవిర్భావం నుంచి పార్టీలో ఉంటూ, పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు కూడా ఎంతో ఒడిదుడుకులను ఎదుర్కొంటూ కార్యకర్తలను కాపాడుకుంటూ వస్తున్న ఆయనకు మంత్రి పదవిని ప్రభుత్వం కల్పిస్తూ రాష్ట్ర క్యాబినెట్లో అవకాశం కల్పించాలని స్వామి నాయక్ కోరారు.

కేంద్రంలో ఎన్డీఏ కూటమి విజయ దుందుభి

విశాలాంధ్ర-నంద్యాల : రాష్ట్రంలోనూ, కేంద్రంలోనూ ఎన్డీఏ కూటమి విజయ దుంబిధిని మోగించిన సందర్భంగా మూడోసారి నరేంద్ర మోడీ ప్రధాన మంత్రిగా ఏకగ్రీవంగా ఎన్నిక కాబడిన సందర్భంలో బిజెపి పార్టీ కార్యాలయంలో మధు ఆధ్వర్యంలో కేక్‌కట్ చేసి బాణా సంచా కాల్చి, స్వీట్స్ పంచి, సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కసిటి కృష్ణమూర్తి, స్వామిరెడ్డి, బాలముని, మహిళా మోర్చా జిల్లా అధ్యక్షులు స్వాతి, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు రామకృష్ణారెడ్డి, అరుణ, ఉపేంద్ర రెడ్డి, లక్ష్మీరెడ్డి, రమేష్‌బాబు, ఈశ్వర్, సాయి, నాగమద్దిలేటి, మోహన్‌రెడ్డి, రామ సుబ్బారెడ్డి, గురుబ్రహ్మం,మధు, భరత్ షణ్ముఖ, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రతిఒక్కరూ గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర-ఆళ్లగడ్డ: గ్రంథాలయాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని రిటైర్డ్ జడ్జి కాశీభట్ల శివ ప్రసాద రావు అన్నారు. పట్టణంలోని శాఖ గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిబిరం ముగింపు కార్యక్రమం లైబ్రేరియన్ అరుణకుమారి ఆధ్వర్యంలో శుక్ర వారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఏప్రిల్ 29 నుండి ప్రారంభమై జూన్ 6వ తేదీ వరకు జరిగిన వేసవి విజ్ఞాన శిబిరంలో విద్యార్థులకు పుస్తకపఠణం, క్విజ్, స్పోకెన్ ఇంగ్లీష్, స్పోర్ట్స్ గేమ్స్ లతోపాటు సామాజిక బాధ్యత ఇతర అంశాలపై అవగాహన కార్యక్రమాలను నిర్వహించి చిత్రలేఖనం , తదితర పోటీలలో ఉత్తీర్ణులైన విద్యార్థులకు శుక్రవారం బహుమతులను అందజేశారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా రిటైర్డ్ జడ్జి కాశీభట్ల శివప్రసాదరావు విద్యార్థులను అలాగే గ్రంథాలయ అధికారి అరుణ కుమారిని ప్రత్యేకంగా అభినందించారు. తల్లిదండ్రుల గొప్పతనాన్ని సమాజంలో ఉన్నత శిఖరాలకు చేరాలంటే పాటించవలసిన పద్ధతులను వారికి వివరించారు. అనంతరం పట్టణ ఎస్ఐ నగిన, ప్రముఖ చర్మవ్యాధి నిపుణులు డాక్టర్ ఏ వి రామ సుబ్రహ్మణ్యం, ప్యానల్ అడ్వకేట్ షాహినా బేగం, సచివాలయ వెల్ఫేర్ సెక్రెటరీ మౌలాలి లు ప్రత్యేక అతిథులుగా పాల్గొని విద్యార్థులకు గ్రంథాలయాల ఆవశ్యకత ను వివరించారు. అనంతరం విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు.

మాజీ 'లెక్క'ల మంత్రి తప్పింది

లెక్కింపు కేంద్రం నుండి వెళ్ళిపోతున్న బుగ్గన

మంత్రి వెంట ఉన్నవారికి ఓట్లు నిల్.. బిల్డప్ ఫుల్..

చులకన భావం, వ్యంగ్యాస్త్రాలే ఎదురు బాణాలై..

కొంప ముంచిన అభివృద్ధి మంత్రం

విశాలాంధ్ర-డోన్ రూరల్: నిజంగా... ఆశ్చర్యంగా కూడా ఉంది. కలలో కూడా అనుకోలేదు... ఇలా జరుగుతుందని ఈనెల 4వ తేదీన వెలువడిన ఎన్నికల ఫలితాలను చూస్తుంటే. సాక్షాత్తు రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి 175 కు 175 అంటూ చేసిన సిద్ధం సభలకు వచ్చిన జనం ఓట్లు ఎక్కడ వేశారో తెలియక వైసీపీ వీరాభిమానులు నిరాశ నిస్పృహలకు గురవుతున్నారు.రాష్ట్రం సంగతి దేవుడెరుగు డోన్ నియోజక వర్గాన్ని రూ.3,500 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టినా ఇక్కడ కూడా బుగ్గన ఓడిపోవడం వైసీపీ నాయకులు అభిమానులు జీర్ణించుకోలేకపోతున్నారు. జగన్మోహన్ రెడ్డి అక్క చెల్లెమ్మలకు, అవ్వ తాతలకు, రైతన్నలకు చిన్నారులకు అందించిన సంక్షేమ పథకాలు తనకు ఓటు మారుతాయని ఆశించిన బుగ్గనకు నిరాశ మిగిల్చింది.

మంత్రి అయ్యాక ఇమేజ్ కు...డ్యామేజ్

నియోజకవర్గానికి ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో అంచలంచలుగా పెంచుకున్న తన ఇమేజ్‌కు ఆర్థికమంత్రి అయ్యాక డ్యామేజ్ కావడం మొదలైంది. నియోజకవర్గ ప్రజలకు అందుబాటు లో లేకుండా పోవడం, చుట్టపు చూపుగాపర్యటనలు చేయడం, గ్రామాల్లోని నాయకులు కార్యకర్తలు సమస్యలపైవచ్చినప్పుడు చులకన చేసి మాట్లాడడం, అన్ని తనకే తెలిసినట్టుగా వ్యంగ్యంగా మాట్లాడు తుండడం వంటి వ్యవహార శైలి ద్వారా గ్రామ గ్రామాన కార్యకర్తలు,అభిమానులు నియోజకవర్గంలో వివిధశ్రేణులను దూరం చేసుకోవడంతో భారీఓటమిని చవిచూడవలసి వచ్చింది. కేవలం నియోజకవర్గం అభివృద్ధి చేశానని ఇక తనకు ఎన్నికల్లో ఎదురులేదన్న అహంకార పూరితమే పరాజయానికి ప్రధాన కారణం అయ్యిందని కొందరి వాదన.

మీడియాపై కూడా ఆర్థికమంత్రి ఆక్రోశం

ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా పనిచేస్తున్న జర్నలిస్టులను కూడా రాజారెడ్డి పట్టించుకున్న పాపాన పోలేదు. తనకు రాజకీయంగా ఉన్నత స్థానం కల్పించిన డోన్ నియోజకవర్గంలో ఎప్పుడు పర్యటించినా తన పర్యటన వివరాలు గోప్యంగా ఉంచుతారు తప్పితే మీడియా వారికి సమాచారం ఇవ్వకపోవడం, తన అవసరాలకు మాత్రమే ప్రెస్ మీట్ లు నిర్వహించి పాత్రికేయులను సైతం దూరంగా ఉంచడం కూడా ఒక కారణం. ప్రభుత్వం నుండి సంక్షేమ పథకాలు ప్రజలకు అందుతున్నాయన్న ధీమా, ప్రజలతో మమేకమై చురుకుగా తిరుగుతున్న నాయకులు కార్యకర్తలను దూరం పెట్టడం కూడా ఆర్థిక మంత్రి బుగ్గన రాజారెడ్డి ఓటమికి ప్రధాన కారణాలని రాజకీయ ప్రత్యర్థులే కాకుండా స్వ పక్ష పార్టీలోని కొందరు గుసగుసలాడుతున్నారు.

ప్రజా తీర్పును గౌరవిస్తాం..ఓటమి కారణాలపై విశ్లేషిస్తాం

గంగుల కుటుంబం కార్యకర్తలకు ఎల్లప్పుడు అండగా ఉంటుంది

మాజీ విప్ గంగుల ప్రభాకర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే గంగుల నాని

విశాలాంధ్ర-ఆళ్లగడ్డ: ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల ఫలితాల్లో ప్రజలు ఇచ్చిన తీర్పును గౌరవిస్తామని మాజీ ఎమ్మెల్సీ గంగుల ప్రభాకర్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం వైసీపీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే గంగుల బ్రిజేంద్రరెడ్డితో కలిసి ఆయన విలేకరులతో మాట్లాడుతూ నియోజకవర్గాభివృద్ధికి దోహదపడతామన్నారు. 86 వేలపై చిలుకు ఓట్లు మాకు వేసిన ప్రజలకు కృతజ్ఞతలు తెలుపుతున్నా మన్నారు. అన్ని కార్యక్రమాల్లో పాలుపంచుకుంటామని కార్యకర్తలకు అండగా ఉంటామన్నారు. గంగుల కుటుంబం కార్యకర్తలకు ఎల్లప్పుడూ అండగా ఉంటుందన్నారు. మాజీ ఎమ్మెల్యే గంగుల బ్రిజేంద్రారెడ్డి మాట్లాడుతూ నూతన ప్రభుత్వానికి శుభాకాంక్షలు తెలియజేశారు. 2024 ఎన్నికల్లో నాకు మద్దతుగా నిలిచిన ప్రజలకు కార్యకర్తలకు ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. ఓటమికి గలకారణాలు విశ్లేషిస్తామన్నారు.నూతన ప్రభుత్వానికి అభివృద్ధిలో సహకరిస్తామన్నారు. ఎటువంటి సమస్యలు వచ్చినా కార్యకర్తలు సమన్వయంతో తమదృష్టికి ముందుగా తీసుకుని రావాలని, చట్టబద్ధంగా వెళ్లాలని ఆయన సూచించారు. నియోజకవర్గ ప్రజల శ్రేయస్సు అభివృద్ధి పై దృష్టిపెట్టుకొని భవిష్యత్తు కార్యాచరణ ప్రణాళిక రూపొందిస్తామన్నారు.కార్యకర్తలకు, ప్రజలకు ఎల్లప్పుడూ అండగా ఉంటామన్నారు.

ఈ సమావేశంలో ఎంపీపీ గజ్జల రాఘవేంద్రరెడ్డి, కౌన్సిలర్ గొట్లూరు సుధాకర్‌రెడ్డి, వైసీపీ నాయకులు మాదం చెన్నయ్య, కులూరు నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పెట్నికోటలో తాగునీటి ఎద్దడి.. వైసీపీ నాయకుల కక్ష సాధింపు అంటున్న ప్రజలు

విశాలాంధ్ర-కొలిమిగుండ్ల : ఇటీవల కురిసిన వర్షాలకు భూగర్భ జలం పెరిగిన పెట్నికోట గ్రామంలో మాత్రం తాగునీటి ఎద్దడి తీరడం లేదు. నాలుగు రోజుల నుండి గ్రామంలో తాగునీటి సమస్యతో ఇబ్బంది పడుతున్న అధికారులు పట్టించుకోవడం లేదన్న ఆరోపణలు వెలువెత్తుతున్నాయి. జడ్పీ చైర్మన్ సొంత గ్రామపంచాయతీ కావడంతో పలు ఆరోపణలు చుట్టుముడుతున్నాయి. ఇటీవల సార్వత్రిక ఎన్నికల్లో పెట్నికోట గ్రామం నుండి టిడిపికి మెజార్టీ లభించడంతోనే గ్రామస్తులకు తాగునీటిని సక్రమంగా సరఫరా చేయడం లేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. గ్రామస్తులకు త్రాగునీటిని అందించేందుకు ప్రభుత్వంగ్రామ సమీపంలోని బోరుబావులు వేయించి అక్కడినుండి పైపులైను ద్వారా త్రాగునీటిని సరఫరా చేస్తున్నారు. గ్రామంలోని చాలా వీధులకు సక్రమంగా త్రాగునీరు సరఫరా లేకపోవడంతో టిడిపి నాయకులు ట్యాంకర్ల ద్వారా త్రాగినీటిని అందిస్తూ దాహం తీరుస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి గ్రామంలోని అన్ని వీధులకు సక్రమంగా త్రాగనీరు అందించేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

నారా లోకేష్‌ను కలిసిన జిల్లా నేతలు

విశాలాంధ్ర-నంద్యాల: తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యద ర్శి నారా లోకేష్‌ను శుక్రవారం ఉండవల్లిలోని చంద్రబాబు నాయుడు నివాసంలో మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మా నంద రెడ్డి కలిశారు.రాష్ట్రంలోనే మంచి మెజార్టీ తో ఘన విజయం సాధించిన నారా లోకేష్‌ను మర్యాద పూర్వకంగా కలిసి భూమా శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా రాష్ట్రంలోని రాజకీయ పరిస్థితులు, కేంద్రంలో టీడీపీ కీలకం కానున్న పరిస్థితులపై లోకేష్‌తో మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి చర్చించారు.

లోకేష్‌ను కలిసిన ఆళ్లగడ్డ నాయకులు

ఆళ్లగడ్డ: తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యదర్శి మంగళగిరి ఎమ్మెల్యే నారా లోకేష్‌ను ఎమ్మెల్యే అఖిలప్రియ సోదరుడు భూమా జగద్విఖ్యాత్ రెడ్డి, భర్త భార్గవరామ్‌లు మర్యాదపూర్వకంగా కలిశారు. ఉండవల్లి లోని చంద్రబాబు స్వగృహంలో నారా లోకేష్‌ను కలిసి పుష్పగుచ్ఛాన్ని అందజేశారు. ఆళ్లగడ్డ నియోజకవర్గంలో భూమా అఖిల ప్రియ మంచి మెజార్టీతో గెలుపొందినందుకు ముఖ్య కారకులైన భార్గవరామ్, జగద్విఖ్యాత్ రెడ్డి లను లోకేష్ అభినందించారు.

లోకేష్‌ను కలిసిన ఎమ్మెల్యే బుడ్డా

వెలుగోడు : శ్రీశైలం నియోజకవర్గ తెలుగు దేశం పార్టీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి శుక్రవారం ఆ పార్టీ జాతీయ కార్య దర్శి నారా లోకేష్‌ను కలిశారు. రాష్ట్రంలో చేసిన యువ గళం పాదయాత్ర వల్లే ప్రజలు టీడీపీకి బ్రహ్మరథం పట్టారని, తిరుగులేని ఆధి పత్యం ఇచ్చారని లోకేష్‌ను అభినందించారు. మంగళగిరిలో భారీ మెజార్టీతో గెలవడం పట్ల బుడ్డా శుభాకాంక్షలు తెలిపారు.

శ్రీశైలం ఎమ్మెల్యేగా ఎన్నికైన శుభ సందర్భంగా విజయవాడలో నారా లోకేష్ ను మర్యాద పూర్వకంగా కలిశారు.

మాజీ ఉప ముఖ్యమంత్రి బివి సుబ్బారెడ్డి సేవలు మరువలేనివి

విశాలాంధ్ర- కోవెలకుంట్ల: రాష్ట్ర మాజీ ఉప ముఖ్యమంత్రి బివి సుబ్బారెడ్డి ఈ ప్రాంత ప్రజలకు చేసిన సేవలు మరువలేనివని ఉమ్మడి జిల్లా ఎంపీటీసీల సంఘం అసోసియేషన్ మాజీ జనరల్ సెక్రెటరీ లాయర్ ప్రేమనాథ్ పేర్కొన్నారు. శుక్రవారం కోవెలకుంట్ల పట్టణంలోని గ్రామ పంచాయతీ పక్కనే ఉన్న బివి సుబ్బారెడ్డి పార్కులో దివంగత బివి సుబ్బారెడ్డి 50వ వర్ధంతి వేడుకలను లాయర్ ప్రేమనాథ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పట్టణ ఉప సర్పంచ్ జిసిఆర్ సూర్యరెడ్డి మాజీ మార్కెట్ గ్రంథాలయ అధికారి పల్లె నర్సింహారెడ్డి తోపాటు పలువురు నాయకులు బీవీ సుబ్బారెడ్డి విగ్రహానికి పూల మాలు వేసి ఘన నివాళులర్పించారు. కార్యక్రమంలో చిక్కేపల్లి ప్రసాద్ రెడ్డి రిటైర్డ్ ఉపాధ్యాయులు ఓబన్న సిపిఎం సుధాకర్ ఆర్ఎస్ఎస్ ఓబులేసు బిజెపి నాయకులు లింగన్న చాందిని రిటైర్డ్ హెడ్మాస్టర్ నారాయణస్వామి గుంజలపాడు కృష్ణారెడ్డి బ్యాంకు పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగులను వేధిస్తే ఫలితాలు పునరావృతమవుతాయి

విశాలాంధ్ర-నంద్యాల : ఉద్యోగ, ఉపాధ్యాయులను వేధిస్తే ఇలాంటి ఫలితాలే పునరావృతమవుతాయనిఎస్టీయూ జిల్లా అధ్యక్షులు మౌలాలి హెచ్చరించారు. శుక్రవారం ఎస్టీయూ జిల్లా కార్యాలయం లో జరిగిన సమావేశంలో జిల్లా అధ్యక్షులు మౌలాలి మాట్లాడుతూ ఉద్యోగులు, ఉపాధ్యాయుల మనోభావాలను, వారిపై కక్ష సాధింపు చర్యలను చేపట్టే ఏ ప్రభుత్వానికైనా ఇలాంటి ఫలితాలు, పరిణామాలు ఎదురవుతాయన్నారు. ఉద్యోగ ఉపాధ్యాయులు ప్రభుత్వంలో ఒక భాగమని, ఉద్యోగుల సంక్షేమం కూడా ప్రభుత్వం యొక్క బాధ్యతని,వారి హక్కులని కాలరాసే ఏ ప్రభుత్వానికైనా పతనం తప్పదన్నారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి ఈవీ గోపాలకృష్ణ, ఆఫీస్ ఇంచార్జ్ ఎల్. సుబ్బయ్య, రాష్ట్ర సాంకేతిక కమిటీ కన్వీనర్ నాగేంద్ర కుమార్, రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు సుబ్బరాయుడు, సంఘ సీనియర్ నాయకులు మనోహర్‌రెడ్డి, రామిరెడ్డి, మండల బాధ్యులు శ్రీకాంత్‌రెడ్డి, నరసింహారావు, నాగేంద్ర కుమార్, ఎయిడెడ్ ప్రసాదు తదితరులు పాల్గొన్నారు.

దర్గాలో పాతేహాలు సమర్పించిన బీసీ ఇందిరమ్మ

విశాలాంధ్ర-బనగానపల్లె: స్థానిక పాత బస్టాండ్‌లోని శ్రీ హజరత్ మీర్ హాశం వలి రహమతుల్లా అలైహి ఉర్సు దేహలి వాలే సాహెబ్ దర్గా ముజావర్ అహ్మద్ హుస్సేన్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యేగా బీసీ జనార్ధన్ రెడ్డి ఎమ్మెల్యే కాగానే మొక్కుబడి తీర్చుకున్న దర్గా ముజవర్ అహమ్మద్ హుసేన్ నేడు దర్గా నందు మొక్కుబడి కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే బీసీ సతీమణి ఇందిరపాల్గొన్నారు. ముందుగా బీసీ ఇందిరమ్మ రాగానే ఫాతేహాలు సమర్పించి అనంతరం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు . ఈ సందర్భంగా దర్గా ముజావర్ హమ్మద్ హుస్సేన్ మాట్లాడుతూ బనగానపల్లె ఎమ్మెల్యేగా ఎమ్మెల్యే బీసీ జనార్ధన్ భారీ మెజారిటీతో గెలుపొందిన సందర్భంగా మంత్రి పదవి రావాలని ఆకాంక్షించినట్లు ఆమె తెలిపారు.

ఘనంగా ఎంపీపీ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-చాగలమర్రి : మండల పరిషత్ అధ్యక్షులు వీరభద్రుడు జన్మదిన వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఎంపీపీ కార్యాలయంలో వైసీపీ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు కేక్‌కట్ చేసి పంచి పెట్టారు. ఈ సందర్భంగా పలువురు పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానం చేశారు. కార్యక్రమంలో సర్పంచు గోవిందయ్య, వైసీపీ నాయకులు గిరిరాజా, సుబ్బయ్య, అంకాల్ రెడ్డి, శ్రీను,ఆనంద్,రవి,పెద్ద మల్లన్న, ఆశీర్వాదం, చిన్న వీరయ్య, రంగయ్య, తదితరులు పాల్గొన్నారు.

దాడిలో గాయపడ్డ బాధితులను పరామర్శించిన బీసీ

విశాలాంధ్ర-బనగానపల్లె : వైసీపీ కార్యకర్తలు దాడిలో గాయపడ్డ బాధితులకు ఎల్లవేళలా అండగా ఉంటామని బనగానపల్లె ఎమ్మెల్యే బిసి జనార్ధన్‌రెడ్డి సోదరుడు, మాజీ సర్పంచు బిసి రాజారెడ్డి అన్నారు. మండలం పరిధిలోని నందవరంలో రెండు రోజుల క్రితం టీడీపీకి ఓట్లు వేస్తారా అంటూ కొందరు వైసీపీ కార్యకర్తలు టీడీపీ కార్య కర్తలైన పెద్ద భాస్కరయ్య గారి భాస్కర్, రవి, గోవిందులపై కర్రలు, రాడ్లు, క్రికెట్ బ్యాట్‌లతో విచక్షణ రహితంగా దాడి చేశారు. ఈ దాడిలో టీడీపీ కార్యకర్తలు ముగ్గురూ తీవ్రంగా గాయపడి బనగానపల్లె ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న బనగానపల్లె పట్టణ మాజీ సర్పంచు బి.సి.రాజారెడ్డి, నందవరం టీడీపీ నాయకులు పి.వి. కుమార్ రెడ్డి, సూర్యనారాయణరెడ్డి, లక్ష్మీరెడ్డిలు ప్రభుత్వ ఆసుపత్రికెళ్లి బాధితులను పరామర్శించి వైద్యులతో మాట్లాడి బాధితులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని కోరారు.

బీసీతోనే అన్ని వర్గాల అభివృద్ధి

విశాలాంధ్ర-కొలిమిగుండ్ల : ప్రజా నాయకుడు బీసీ జనార్ధన్ రెడ్డి గెలుపు బనగానపల్లె నియోజకవర్గ ప్రజల అభివృద్ధికి నాందిఅని మండల తెలుగు యువత అధ్యక్షులు గొంగటి హుసేన్ రెడ్డి అన్నారు.సార్వత్రిక ఎన్నికల్లో టిడిపి అఖండ విజయం సాధించడంతోపాటు బనగానపల్లి ఎమ్మెల్యేగా బీసీ జనార్ధన్ రెడ్డి అత్యధిక మెజార్టీతో గెలుపొందడంతో మండలంలోని తన స్వగ్రామం పెట్నికోటలోశుక్రవారం గోరుమాని పల్లి మూలే హుస్సేన్ రెడ్డి, టిడిపి నాయకులు, కార్యకర్తలు కలిసి ఆయన సంబరాలలో పాల్గొన్నారు. టపాసులు పేల్చి స్వీట్లు పంచుకున్నారు. ఈ సందర్భంగా జి.హుస్సేన్ రెడ్డి మాట్లాడుతూతమ నాయకుడు బీసీ జనార్ధన్‌రెడ్డి గెలుపు ప్రజా విజయ మన్నారు. వైసీపీ అరాచక పాలనకు అన్ని వర్గాలు చెంపపెట్టుల తీర్పు ఇచ్చాయన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసే ప్రభుత్వంలో బీసీకి మంత్రిగా స్థానం కల్పించాలన్నారు. వైసీపీ పాలనలో ఎలాంటి అభివృద్ధి సంక్షేమం లేకపోవడంతోనే మండల ప్రజలు టీడీపీకి మంచి మెజార్టీ అందించారన్నారు. సంబరాలలో నారాయణరెడ్డి, సుబ్బారెడ్డి, రవీంద్ర, ప్రసాద్, రామాంజనేయరెడ్డి,వెంకట్ శివారెడ్డి, నాగిరెడ్డి, శివాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర కర్నూలు

www.visalaandhra.com

కర్నూలు, శనివారం 08, జూన్ 2024

వేదావతి నదిలో ప్రవహిస్తున్న వరద నీరు

విశాలాంధ్ర–హొళగుంద : మార్లమడికి సమీపంలో ప్రవహించే వేదావతి నదిలో శుక్రవారం వరదనీరు భారి స్థాయిలో ప్రవహించాయి మండలంలో 42.2 మి.మీ. వర్షం కురిసిందని తహశీల్దార్ ప్రసాద్ తెలిపారు. గత వారంలో కురిసిన వర్షానికి ప్రజలు పత్తి, వేరుశనగ, ఉద్యానవన పంటలను విత్తారు. అయితే సకాలంలో వర్షాలు పడడంతో పంటల దిగుబడికి ఎంతో అనుకూలమైందని రైతన్నలు పేర్కొన్నారు. అలాగే పొలం పనులు చేయని రైతన్నలు పత్తి విత్తనాలతో పాటు ఇతర విత్తనాలు నాటడానికి తండోపతండాలుగా విత్తనాల అంగళ్ళ వద్ద రైతుల తాకడి ఎక్కువ కనిపించింది. వర్షం కురవడంతో వాతావరణం చల్లబడింది వేదావతినదిలో వరదనీరు ప్రవహించడంతో సాగునీటికి ఇబ్బంది లేకుండా పోయిందని నది తీరా ప్రాంతాల ప్రజలు పేర్కొన్నారు. మండలంలో రెండు గంటలపాటు ఉరుములు మెరుపులతో వర్షం కురిసింది వాగులు, వంకలు వరద నీటితో పొంగి ప్రవహించాయి తుంగభద్ర డ్యాంకు 1500 క్యూసెక్కుల వరద నీరు ప్రవహిస్తోంది. మలినేడు ప్రాంతాలు భారీ వర్షాలు కురుస్తున్నాయి.రైతన్నలు తుంగభద్రడ్యామ్ వైపు ఆశగా ఎదురు చూస్తున్నారు.ఈఏడాది డ్యామ్ పూర్తిస్థాయిలో నిండి రెండు పంటలకు సాగునీరు అందాలని రైతన్నలు ఆశాభావం వ్యక్తం చేశారు. తుంగభద్ర డ్యాం నిండితే మూడు రాష్ట్రాల ప్రజలకు సాగు, తాగునీరు అందుతాయి. ఖరీఫ్ సీజన్ ప్రారంభంలోనే వర్షాలు సమృద్ధిగా కురవడంతో ప్రజలు ఎంతో ఆనందంతో ఉన్నారు.

ప్రారంభం ఇంటర్ ప్రవేశాలు -ప్రిన్సిపాల్ రమాదేవి

విశాలాంధ్ర–ఆలూరు : ఆలూరు జూనియర్ కళాశాలలో అడ్మిషన్లు ప్రారంభమైనట్లు ప్రిన్సి పాల్ రమాదేవి తెలిపారు. శుక్రవారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ ఎంపీసీ, బైపీసీ ఇంగ్లీష్ తెలుగు మీడియంలో ఉన్నాయన్నారు. అలాగే సీఈఏ,హెచ్ఈసి. ఒకేషన్ల్ కోర్సులు కూడా ఉన్నాయని, తెలుగు మీడియంలో ఉన్నాయనిచెప్పారు. విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. మరిన్ని వివరాలకు స్థానిక కళాశాలను సంప్రదించాలన్నారు ఆమె తెలిపారు.

నూతన ప్రభుత్వంలో బెర్త్ రేసులో పలువురు నేతలు..పెరుగుతున్న ఆశావహులు

విశాలాంధ్ర బ్యూరో–కర్నూలు : నూతనంగా ఏర్పడనున్న కూ టమి ప్రభుత్వంలో బెర్త్ఎవరికి అన్న దానిపై ఉమ్మడి కర్నూలు జిల్లాలలో భాచర్చ జరుగుతుంది. ఎన్నికలలో సూనామి వచ్చి నట్లుగా కూటమి అనూహ్య విజయం సాధించడం జరిగింది. గత ఎన్నికలలో వైసీపీ సాధించిన సీట్ల కంటే 14 సీట్లు అధ నంగా సాధించడంతోపాటు పాలక వైసీపీకి ప్రతి పక్షస్థానం కూడా దక్కకపోవడం ప్రభుత్వంపై ప్రజల్లో ఉన్న వ్యతిరేఖత, ని శృబ్ద విప్లవం బహిర్గతమైంది. ఉమ్మడి కర్నూలు జిల్లాలో 20 19 ఎన్నికలలో రెండు ఎంపీలు, 14 అసెంబ్లీ స్థానాలలో విజ యం సాధించి వైసీపీ క్లీన్‌స్వీప్ చేసింది. 2024 సాదారణ ఎన్నికల్లో కూడా గత ఎన్నికలలో సాధించిన మెజారిటీ తిరిగి సాధిస్తామని వైసీపీ నాయకులు నమ్మకంతో ఉన్నారు. ఎలాగైనా జిల్లాలో పాగవేయాలని కనీసం సగంసీట్లు అయినా సాధిం చాలని టీడీపీ నాయకులు తీవ్రంగా కష్టపడ్డారు. బరిలో సమ ర్థులైన నేతలను బరిలో దింపడమే కాకుండా వారి విజయం కోసం పార్టీ నేతలు, కార్యకర్తలు శక్తివంచన లేకుండా కృషి చేశారు. రాయలసీమలో వైసీపీకి బారీ మెజారిటీ వస్తుందని గత ఎన్నికల్లో రాయలసీమలో ఉన్న 52 స్థానాల్లో టీడీపీ 3 స్థానాలకే పరిమితం కాగా వైసీపీ 49స్థానాల్లో విజయం సాధించింది. ఈసారి కనీసం 35 నుండి 40 స్థానాల్లో విజయం సాధిస్తామని వైసీపీ బావించింది. అనూహ్యంగా జిల్లాలో 2 పార్లమెంట్, టీడీపీ కూటమి 12 స్థానాల్లో విజయం సాధించడం, రాయలసీమలో 45 స్థానాల్లో విజయం సాధించడం వైసీపీ నేతలకు మింగుడు పడటం లేదు. దీంతో నూతనంగా ఏర్పడబోయో ప్రభుత్వంలో బెర్త్ ఎవరికి లభిస్తుందా అన్న చర్చ బారీగా జరుగుతుంది. ఉమ్మడి కర్నూలు జిల్లాలో 2 లేదా 3 మంత్రి పదవులు వచ్చే అవకాశం ఉంది. ఇందులో పార్టీ కు లాల సమీకరణ సీనియారిటీ ప్రతిపధిక మీద కేటాయింపులు జరుగుతాయనే ప్రచారం ఉంది. ముఖ్యంగా ప్రస్తుతం మొదటి సారిగా డోన్‌లో ఆర్థిక మంత్రి బుగ్గనపై అనూహ్యంగా బరిలో దిగి విజయధంగా మోగించిన మాజీ కేంద్రమంత్రి కోట్ల జయ సూర్యప్రకాష్‌రెడ్డి, చంద్రబాబుతో సన్నిహిత సంబంధాలు కలిగి వైసీపీ అక్రమకేసులో నెలరోజుల పాటు జైలుకు వెళ్ళిన బీసీ జనార్ధనరెడ్డి ,మాజీ మంత్రి మైనారిటీ నేత ఎన్ఎండీ ఫరూక్, మాజీ మంత్రి భూమా అఖిల ప్రియలు నంద్యాల జిల్లా నుండి పోటీ ఉండగా కర్నూలు జిల్లా నుండి సామాజిక సమీకరణలో భాగంగా ఆర్యవైశ్య రాష్ట్రంలో ఇద్దరు మాత్రమే విజయం సాధించడం జరిగింది. వారిలో టీజీ భరత్‌కు స్థానం లభించే అవకాశం ఉందని ప్రచారం ఉంది. కర్నూలు జిల్లా అంటేనే బీసీలకు పెట్టని కోట అందులో టీడీపీ అధి కారంలోకి వచ్చిన ప్రతి సారి బీసీకు అధిక ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుంది. ముఖ్యంగా కేఈ క్రిష్ణమూర్తి, కేఈ ప్రభాకర్‌లు మంత్రి వర్గంలో చోటు లభించేది. వైసీపీ అధికారంలో ఉన్న బీసీలకే అవకాశం కల్పించి ఐదేళ్ల పాటు గుమ్మనూరు జయరాంకు మంత్రి వర్గం లో చోటు లభించింది. ఒక వేళ టీడీపీ బీసీలకు అవకాశం కల్పిస్తే కేఈ శ్యాంబాబుకు మంత్రివర్గంలో చోటు లభించే అవ కాశం ఉందంటున్నారు. ఏది ఏమైనా ఉమ్మడి కర్నూలు జిల్లా లో నూతన ప్రభుత్వంలో బెర్త్ కోసం ఎవరికి వారు తమ ప్ర యత్నాలు ముమ్మరం చేస్తున్నారు.మంత్రి వర్గంలో చోటు తో పాటు పార్టీ విప్ లాంటి క్యాబినెట్ హోదా కలిగిన పదవులు అయినా వస్తాయిని ఆశతో ఉన్నారు. ఈనెల 12న ముఖ్యంగా చంద్రబాబునాయుడు ప్రమాణస్వీకారం జరగనుండంతో ఆయ నతో పాటు ఎంత మంది మంత్రులు ప్రమాణస్వీకారం చేస్తారు లేదా మరోసారి మంత్రి వర్గం ఏర్పాటు చేస్తారా అనేది చర్చ నడుస్తుంది. ఏదేమైనా ఈనెల 12వ తేదీ వరకు అందరం వేచి చూడక తప్పదు మరీ..!

కర్నూలులో ఎయిర్ బస్ రెస్టారెంట్ ను ప్రారంభించిన రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్

విశాలాంధ్ర బ్యూరో– కర్నూలు : నగరంలో ఆధునిక హంగులతో తొలిసారిగా ఏర్పాటు చేసిన కర్నూలు ఎయిర్ బస్ మల్టీ కుషన్ రెస్టారెంట్‌ను రాజ్యసభ మాజీ సభ్యులు జీ వెంకటేష్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు .ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో టిడిపి నేత గౌరు వెంకట్ రెడ్డి, ప్రముఖ న్యాయవాది పురుషోత్తంరెడ్డి, సిటీ కేబుల్ జనరల్ మేనేజర్ ఎస్ కె మహేష్‌తోపాటు రెస్టారెంట్ నిర్వాహకులు ఇర్షాద్, హఫీజ్, రషీద్, షేక్షావలి,మహేష్, రాజు, రఘు, అల్తాఫ్, సలీవమ్‌ల పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎయిర్బస్ రెస్టారెంట్ ను రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్ పరిశీలించారు. వినూత్న ఆలోచనతో ఈ రెస్టారెంట్ ను ఏర్పాటుచేసిన నిర్వాహకులను ఆయన అభినందించారు. కర్నూల్ నగరంలోనే తొలిసారిగా ఏర్పాటు చేసిన ఎయిర్ బస్ రెస్టారెంట్ అందర్నీ ఆకట్టుకుంటుంది. ఈ సందర్భంగా రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్ మాట్లాడుతూ నగరంలో కార్పొరేట్ నగరాల స్థాయిలో ఆధునిక హంగులతో రెస్టారెంట్లను ఏర్పాటు చేయడం అభినందనీయమని చెప్పారు .ముఖ్యంగా అందరినీ అలరించేలా ఎయిర్ బస్ రెస్టారెంట్ ఏర్పాటు చేయడం అభినందనీయమని తెలిపారు .ఎయిర్బస్ రెస్టారెంట్ నిజమైన విమానంలో ఉన్న అనుభూతిని కలుగజేస్తుందని వివరించారు. ఈ రెస్టారెంట్ వ్యాపార వరంగా వృద్ధి లోకి రావాలని ఆకాంక్షించారు.

నైన్ ఆర్ అరేబియన్ రెస్టారెంట్ ను ప్రారంభించిన రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్

విశాలాంధ్ర బ్యూరో–కర్నూలు : నగరంలో ఏర్పాటు చేసిన మండి నైన్ ఆర్ అరేబియన్ రెస్టారెంట్‌ను రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈకార్యక్రమంలో రెస్టారెంట్ నిర్వాహ కులు పవన్, రవి, మాధవ్, చంద్రశేఖర్ తో పాటు సిటీ కేబుల్ జనరల్ మేనేజర్ ఎస్ కే మహేష్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అరేబియన్ రెస్టారెంట్‌ను టీజీ వెంకటేష్ పరిశీలించారు. దీనికి సంబంధిం చిన ప్రత్యేకతలను నిర్వాహకులు రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్‌కు వివరించారు. అధునాతన హంగులతో ఈరెస్టారెంట్‌ను తీర్చిదిద్దారు. ఈ సందర్భంగా టీజీ వెంకటేష్ మాట్లాడుతూ అరేబియన్ దేశాల వాతావరణం ఉట్టిపడేలా నగరంలో మండి అరేబియన్ రెస్టారెంట్ ను ఏర్పాటు చేయడం అభినందనీయమని తెలిపారు . మారిన పరిస్థితులకు అనుగుణంగా ప్రజలు కూడా పాత సాంప్రదాయాల నుంచి నూతన సాంప్రదాయాల వైపు అడుగులు వేయాలని చెప్పారు .ప్రస్తుతం రెస్టారెంట్లకు మంచి డిమాండ్ ఉందని యువకులు ఏర్పాటుచేసిన అరేబియన్ రెస్టారెంట్ మంచి ఆదరణతో అభివృద్ధిలోకి రావాలని ఆకాంక్షించారు. ప్రజలు కూడా ఈ రెస్టారెంట్ ను ఆదరించాలని అందరి అభిరుచులకు అనుగుణంగా అన్ని రకాల వెరైటీ ఆహార పదార్థాలను నిర్వాహకులు ఏర్పాటు చేయడం అభినందనీయమని చెప్పారు.

ఎమ్మెల్యే కేఈ.శ్యాంబాబుకు శుభాకాంక్షలు

విశాలాంధ్ర–పత్తికొండ: ఎమ్మెల్యే కేఈ శ్యాం బాబును శుక్రవారం పోలీసు అధికారులు మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. పత్తికొండలోని ఎమ్మెల్యే స్వగృహం నందు డీఎస్పీ శ్రీనివాస్‌రెడ్డితో పాటు సీఐలు మురళి మోహన్, ప్రవీణ్ కుమార్‌రెడ్డి, ఎస్సైలు, పోలీసు సిబ్బంది ఆయనను కలిసి మాట్లాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేఈ శ్యాంబాబు మాట్లాడుతూ నియోజకవర్గంలో శాంతిభద్రతల పరిరక్షణ కోసం పని చేయాలని సూచించారు. పోలీస్ వారికి తమ సహకారం ఎల్ల వేళలా ఉంటుందని, ప్రజాజీవనానికి ఇబ్బందులు కలిగించే అసాంఘిక కార్యక్రమాలపై గట్టి చర్యలు చేపట్టాలని సూచించారు.

చంద్రుడు వచ్చేనయా..వరుణుడు కారుణించనేయా..!

విశాలాంధ్ర–తుగ్గలి: రాష్ట్రంలో సార్వత్రిక ఎన్నికలు మొదలవగానే రాష్ట్రంలో ముందస్తు వర్షాలు మొదలయ్యాయి.అయితే ఒకమోస్తాదు వర్షం మాత్రమే నమోదయింది. ఎన్నికల అనంతరం చంద్రబాబు గెలవగానే ప్రకృతి కరుణించింది. శుక్రవారం సాయంత్రం మండలంలో అధికంగా వర్షం కురవడంతో టీడీపీ శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.మండలంలోని ప్రజలు సైతం చంద్రుడు వచ్చేనయా వరుణుడు కారుణించెనయా అంటూ ఆనందం వ్యక్తం చేస్తున్నారు. గడచిన ఐదేళ్లుగా కురవని వర్షం చంద్రబాబు గెలిచిన వారంలోనే చెరువులు నిండుతున్నాయని అంటున్నారు.

నీట్ ఫలితాల్లో ప్రతిభా కనబరిచిన సానియా దేశాయ్

విశాలాంధ్ర–కర్నూలు : కర్నూలు నగరంలోని పాతబస్తీలో నివాసం ఉండే సీపీఎం పార్టీ నాయకులు అబ్దుల్ దేశాయ్ కుమార్తె సానియా దేశాయ్ నీట్ ఫలితాల్లో ప్రతిభ కనబరిచి అత్యధికంగా మార్కులను సాధించిన సందర్భంగా ఆమె ప్రతిభను కొనియాడుతూ ఆవాజ్ నగర కమిటీ ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమాన్ని ఇలియాజ్ అధ్యక్షతన నిర్వహించారు. ఆవాజ్ నగర కమిటీ అధ్యక్ష కార్యదర్శులు ఇక్బాల్ హుస్సేన్, మొహమ్మద్‌షరీఫ్‌లు ముఖ్య అతిథులుగాహాజరై ప్రసంగించారు.అత్యుత్తమ ఫలితాలు మరెన్నో సాధించాలని కోరుకుంటున్నామన్నారు. డాక్టర్ ఎంబీబీఎస్ సీటు తెచ్చుకొని పేద బడుగు బలహీనవర్గాల వారికి తమ యొక్క సేవలు కొనసాగించాలని ఆకాంక్షించారు.

వైసీపీ ఎంపీటిసి అనారోగ్యంతో మృతి

విశాలాంధ్ర–ఆదోని రూరల్: బసరకోడు, అలసంద గుత్తి,సలకలకొండ గ్రామాలకు చెందిన ఎంపీటీసీ ఎం.పెద్ద పెద్దయ్య అనారోగ్యంతో మృతి చెందిన సంఘటన శుక్రవారం చోటు చేసుకుంది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల మేరకు ఉదయాన్నే కాలకృత్యాలు అనంతరం టీ తాగేందుకు ఈశ్వర దేవాలయం దగ్గర ఉన్న టీ బంకు దగ్గరకు వెళ్లి టీ తాగి ఉదయం 7 గంటల సమయంలో తిరిగి ఇంటికి వచ్చేసరికి ఎక్కువ అవ్వడంతో తీవ్రఅస్వస్థతకు గురవగా చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలిస్తున్న మార్గమధ్యలోనే మృతి చెందినట్లు తెలిపారు. మృతుడి భార్య ఎం.ఈరమ్మ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో బసరుకోడుసర్పంచుగా ఐదేళ్లపాటు సేవలందించింది. మృతుడు పెద్ద పెద్దయ్య పదేళ్లపాటు స్టోర్ డీలరుగా ప్రజలకు సేవ చేశారు. జరిగిన సంఘటన తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే సాయి ప్రసాద్ రెడ్డి, సర్పంచు రామకోటి రెడ్డి, వైసీపీ సీనియర్ నాయకుడు ఉరుకుందప్ప డీలర్ సోమశంకర్, రాజన్న, మాజీ సర్పంచ్ తమ్మన్న,మాజీ ఎంపిటిసి వెంకోబా,మాజీ పేరెంట్స్ కమిటీ చైర్మన్ భరత్,పలువురు వైసిపి నాయకులు పెద్ద ఎత్తున తరలివచ్చి భౌతికాయాన్ని సందర్శించి పూలమాలలు వేసి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.మృతుడు పెద్దపెద్దయ్య లేని లోటు వైసీపీకి తీరనిలోటని వైసీపీ నాయకులు,కార్యకర్తలు మీడియాకు తెలియజేశారు.

పాఠ్యపుస్తకాలు యూనిఫాంలు అమ్ముతున్న పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర బ్యూరో–కర్నూలు : వామపక్ష విద్యార్థి సంఘాలు ఏఐఎస్ఎఫ్, పిడిఎస్యు, ఏఐఎస్ఎ, కమిటీ ఆధ్వర్యంలో కర్నూల్ నగరంలోని నారాయణ భాష్యం పాఠశాలల్లో పాఠ్యపుస్తకాలు యూనిఫాంలో షూస్ బెల్ట్‌లు అమ్ముతూ శుక్రవారం ధర్నా నిర్వహించారు. ఈ ధర్నా నుద్దేశించి ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు డి.సోమన్న, ఏఐఎస్ఏ జిల్లా కార్యదర్శి నాగార్జున, పీడీఎస్‌యూ జిల్లా ఉపాధ్యక్షులు రమణలు మాట్లాడుతూ కర్నూల్ జిల్లాలో కార్పొరేట్, ప్రవేట్ విద్యాసంస్థల ఆగడాలు రోజురోజుకి ఎక్కువ అవుతాయని ప్రభుత్వ నిబంధనలను యధేచ్ఛగా తుంగలో తొక్కుతున్నారని అందులో నారాయణ, భాష్యం, కేశవరెడ్డి, విద్యాసంస్థలు ముందు వరుసలో ఉన్నాయని వాటి మీద చర్యలు తీసుకోవడంలో డీఈవో నిర్లక్ష్యం వహించడం సిగ్గుమాలిన చర్యని వారు మండిపడ్డారు. కర్నూలు నగరంలో నడి బొడ్డులో ఉన్న కూడా నారాయణ విద్యాసంస్థలు వ్యాపారం లాగా పాఠ్యపుస్తకాలు, యూనిఫాంలు, సూసు, బెల్టులు అంటూ వ్యాపారం చేస్తా ఉన్నాయని అయిన కూడా డీఈవో పట్టించుకోకపోవడం బాధాకరమైన విషయమన్నారు.భాష్యం పాఠశాలలో ముందస్తు అడ్మిషన్లతో పాటు ముందుగానే క్లాసులు కూడా నిర్వహించడం దారుణమని ఆందోళన వ్యక్తం చేశారు. విద్యా అకాడమియర్ ప్రారంభం కాకముందే అడ్మిషన్లతో పాటు క్లాసులు నిర్వహిస్తున్న కూడా విద్యాశాఖ అధికారులు పట్టించుకోకపోవడం అనేక అనుమానాలకు తావిస్తోందన్నారు. కర్నూలు డీఈవో కార్పొరేట్ ప్రైవేట్ విద్యాసంస్థల దగ్గర ఎన్ని లక్షలు తీసుకున్నారో అన్న అనుమానాలు వ్యక్తమవుతా ఉన్నాయన్నారు. గత పది రోజుల నుంచి విద్యార్థి సంఘాలు పాఠ్యపుస్తకాలతో పాటు అక్రమ అడ్మిషన్లను అడ్డుకొని వాటి మీద చర్యలు చేపట్టాలని పక్క ప్రూఫ్ తో పట్టించినా కూడా జిల్లా విద్యాధికారి డీఈఓ ఇప్పటిదాకా స్పందించకపోవడం దారుణమైనటువంటి విషయమని వాటితో పాటు కేశవరెడ్డి విద్యాసంస్థల్లో కూడా ముందస్తు అడ్మిషన్లతో పాటు ముందస్తు ఫీజులు కూడా కట్టించుకుంటూ విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి వేలకు వేలు వసూలు చేస్తూ ధనార్జన ధ్యేయంగా పాఠశాలలు నడుస్తూ ఉన్నాయని అటువంటి పాఠశాలల మీద తక్షణమే జిల్లా కలెక్టర్ కూడా స్పందించి వాటి గుర్తింపు రద్దు చేయాలని డీఈఓని వెంటనే ఆ పదవి నుంచి తొలగించాలని వారు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో వామ పక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో డీఈవో కార్యాలయాన్ని ముట్టడిస్తామని అక్కడ జరిగే ఉద్యమానికి నైతిక బాధ్యత డీఈఓ కార్యాలయ సిబ్బంది వహించవలసి వస్తుందని వారు హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నగర కోశాధికారి అశోక్, పీడీఎస్‌యూ నగర ఉపాధ్యక్షులు దామోదర్, ఏఐఎస్ఏ నాయకులు హను మంతు, కిరణ్, ఏఐఎస్ఎఫ్ నగర నాయకులు అఖి, మహీంద్రా, అఖిల్, ఆనంద్, పురుషోత్తం, పిడిఎస్యు నాయకులు నరేంద్ర, సాయి, తదితరులు పాల్గొన్నారు.

సులువాయి ఉన్నత పాఠశాల హెచ్‌ఎం అనారోగ్యంతో మృతి

విశాలాంధ్ర–హొళగుంద : మండలంలోని సులువాయి కన్నడ జిల్లా పరిషత్ హై స్కూల్ హెడ్మాస్టర్‌గా పనిచేస్తున్న ఓ గురు సిద్దయ్యస్వామి(60) అనారోగ్యంతో శుక్రవారం మృతి చెందారు. కర్నూలు ఆసుపత్రిలో వైద్య చికిత్స పొందుతూ మరణించారని మాజీ సర్పంచు హెచ్ రాజా పంపనగౌడ్ తెలిపార.ఉత్తమ ఉపాధ్యాయుడిగా హెడ్మాస్టర్ గా విద్యార్థులకు విద్యాబుద్ధి నేర్పడమేగాక విద్యాభివృద్ధికి ఎంతో కృషి చేశాడని కొనియాడారు. ప్రతి ఏటా దేవమ్మ ఆలయంలో జరిగే నవరాత్రి దేవి పురాణ ప్రవచనాన్ని హెడ్మాస్టర్ గురు సిద్దయ్య స్వామి ప్రజలకు ప్రవచించేవారని అలాగే మండలంలో జ్యోతిష్కుడగ పురోహితుడుగా ప్రజలకు ఎంతో సేవ చేశారన్నారు. హెడ్మాస్టర్ మృతి పట్ల ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు, ప్రైవేటు ఉపాధ్యాయులు ప్రజలు మృతుని కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు .భౌతికకాయాన్ని సందర్శించి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.మృతుడికి ఇద్దరు భార్యలు ఒక కుమార్తె ఉన్నారు .హెడ్మాస్టర్ మృతి పట్ల విద్యార్థులు కన్నీరు మున్నీరుగా ఏడ్చారు .సినిమా టాకీస్ వక్కలో ఉన్న పూర్వీకుల స్థలంలోని హెడ్మాస్టర్‌కు శవ సంస్కారం నిర్వహించారు .భారీ సంఖ్యలో బంధుమిత్రులు ప్రజలు ప్రజాప్రతినిధులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మలేరియా వ్యతిరేక మహెూత్సవం పై అవగాహన ర్యాలీ

విశాలాంధ్ర–కోడుమూరు: మలేరియా వ్యతిరేక మహెూత్సవం సందర్భంగా కోలోకేటెడ్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ శ్రీమంత్ మాదన్న ఆధ్వర్యంలో మలేరియా పై అవగాహన ర్యాలీ నిర్వహించారు.శుక్రవారం పట్టణంలోని స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయం నుండ గ్రామ పుర వీధుల గుండా ర్యాలీ నిర్వహించి, ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా ఆరోగ్య సమతుల్యత సాధనకై మలేరియా వ్యతిరేక పోరాటాన్ని వేగవంతం చేయాలనే నినాదంతో పనిచేస్తున్నామని తెలిపారు.వణుకుతో కూడిన జ్వరం, తలనొప్పి, ఒళ్ళు నొప్పులు, వికారం లేదా వాంతులు కావడం మలేరియా లక్షణాలని,ఇవి ఉన్నట్లయితే మలేరియా జ్వరమని అనుమాన పడి వెంటనే వైద్యులను సంప్రదించి మలేరియాకు ఉచితంగా చికిత్స తీసుకోలేనని చెప్పారు.మలేరియా సాధారణంగా మురుగు నిల్వ నీటిలో పెరిగే ఆడనాఫిలిస్ దోమ కుట్టడం వలన వస్తుందన్నారు. మలేరియా జ్వరం నివారణకు ముందు జాగ్రత్త చర్యలుగా ఇంటి పరిసరాలలో పనికిరాని పడవేసిన తొట్లు,డబ్బాలు టైర్లు, కొబ్బరి చిప్పలు,మొదలగు వాటిలో నీరు నిల్వ ఉండడం వల్ల దోమలు ఉత్పత్తి చెందుతాయని,అలాంటి వాటిని ఎప్పటికప్పుడు తొలగించవలయునని, దోమ తెరలను ఉపయోగించాలని పేర్కొన్నారు.కిటికీలు తలుపులకు నెట్లు బిగించుకోవలనని,ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవాలన్నారు. ఎక్కువగా ద్రవ ఆహారం తీసుకోవడం ముఖ్యమని, బయట ప్రాంతాల్లో అపరిశుభ్రత ఆహారం తీసుకోవడం మానేయవలెనని, ఆరుబయట నిద్రించకూడదని సూచించారు.ప్రతి శుక్రవారం తప్పనిసరిగా డ్రైడే పాటించి అన్ని నీటి నిల్వలను శుభ్రపరిచి పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు.మలేరియా నిర్మూలనకు అందరూ కలిసికట్టుగా కృషి చేయవలెనని తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో ఎంపిహెచ్ఈఓ కే నరసప్ప,హెల్త్ సూపర్వైజర్ కే కమాల్ సాహెబ్,కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్,ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

కోడుమూరు సీఐకే సైబర్ నేరగాళ్లు కుచ్చుటోపీ..!

విశాలాంధ్ర–కోడుమూరు : సైబర్ నేరగాళ్లు చెలరేగిపోతున్నారు.స్మార్ట్ యుగంలో ఏ లింక్ మాటున..ఏ మోసం దాగి ఉందో కూడా తెలియని పరిస్థితి ఏర్పడింది. సోషల్ మీడియా కేంద్రంగా వాట్సప్ కుఏదైనా లింక్‌వచ్చిందో.. వేమర పాటున ఆవ్యక్తి పొరపాటుగా ఆ లింకు పైన క్లిక్ చేసినాడంటే అంతే సంగతి. సదరు వ్యక్తి ఖాతాలో ఉన్న సొమ్ము మొత్తం ఖాళీ అయిపోతోంది.ఇక మరీ చెప్పాలంటే ఈ మధ్యకాలంలో జిల్లాలో సైబర్ మోసాలు పెరిగి పోతున్నాయి.సైబర్ నేరగాళ్లు సామాన్య ప్రజలనే కాకుండా పోలీసులకు సైతం కుచ్చుటోపీ పెట్టి సవాల్ విసురుతున్నారు.తాజాగా, కోడుమూరు సీఐ మన్సురుద్దీన్ ఖాతా నుంచి రూ2.20 లక్షలు కొట్టేసిన ఘటన జిల్లాలో కలకలం రేపింది.ఈనెల 4వ తేదీన సీఐ మున్సురుద్దీన్ ఖాతా నుంచి డబ్బులు మాయమైనట్లు గుర్తించారు.సీఐ పర్సనల్ సిమ్ బ్లాక్ కావడంతో ఆలస్యంగా ఘటన వెలుగులోకి వచ్చింది.సిమ్ ఆక్టివేట్ అయిన వెంటనే డబ్బులు డ్రా చేసినట్లు మెసేజ్ రావడంతో హుటాహుటిన బ్యాంకు అధికారులను కలిశారు. సీఐ మన్సురుద్దీన్ డబ్బులు తాను డ్రా చేయలేదని చెప్పడంతో ఖాతాను పరిశీలించిన అధికారులు సైబర్ నేరగాళ్లు హ్యాక్ చేసినట్లు గుర్తించారు. దీంతో సీఐ పోలీసులకు ఫిర్యాదు చేశారు.కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నారు.

అధికారుల నిర్లక్ష్యం రాకపోకలు అంతరాయం

విశాలాంధ్ర–తుగ్గలి: మండల కేంద్రమైన తుగ్గలి నుండి మామిళ్ళకుంట, కోతి కొండ గ్రామాలకు వెళ్లే దారి శుక్రవారం కురిసిన వర్షానికి రోడ్డు కోతకు గురైంది ఈ రోడ్డు ఇలా వర్షానికి కోతకు గురి కావడం ఇది మూడోసారి ఆర్ అండ్ బి అధికారులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్న నామమాత్రపు రోడ్డు వేయడం పారిపాటయింది దీంతో తుగ్గలి నుండి మామిడికుంట,కోతి కొండ గ్రామాలకు వెళ్లే ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారనే చెప్పాలి.అసలే గ్రామస్తులు తమ పొలాలలో సేద్యం చేయాలంటే ఈ దారి గుండా నే వెళ్లాలి ఇది కాస్త కోతకు గురికావడంతో రైతులు రేపు నుంచి తమ పొలాలకు ఎలా వెళ్లాలి అని లబోదిబోమంటున్నారు.ఇప్పటికైనా ఆర్ అండ్ బి అధికారులు స్పందించి కోతకు గురైన ప్రదేశంలో మోరీలు పెద్దవి వేసి రోడ్డు నిర్మించాలని కోరుతున్నారు. లేకపోతే మరల వచ్చే వర్షానికి రోడ్డు కోతకు గురికాక తప్పదని అంటున్నారు.

అన్నం పరబ్రహ్మ స్వరూపం

విశాలాంధ్ర–కర్నూలు : అన్నం సాక్ష్యాత్తు పరబ్రహ్మ స్వరూపం అని అహారాన్ని వృధా చేస్తే దైవాన్ని అవమానించినట్లేనని జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి, రాయలసీమ మహిళ సంఘ్ వ్యయవస్థాపక అధ్యక్షురాలు శకుంతల అన్నారు.ప్రపంచ ఆరోగ్య భద్రత దినోత్సవం సందర్భంగా రాయలసీమ మహిళ సంఘ్ అద్వర్యంలో శుక్రవారం ఈ కార్యక్రమాన్ని శకుంతల ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక అశోక్‌నగర్‌లో శకుంతల నడుపుతున్న పట్టణ నిరాశ్రయుల వసతిగృహంలోని వృద్దులకు స్వయంగా ఇంటి దగ్గర శకుంతల ఆహారం తయారుచేసి ప్యాకెట్స్ అందజేశారు. అనంతరం ఆహార ప్రాముఖ్యతను వివరించారు.

నేడు వరల్డ్ బ్రెయిన్ ట్యూమర్ డే

విశాలాంధ్ర బ్యూరో–కర్నూలు : మానవ శరీరం పనితీరు మొత్తం మెదడు మీదే ఆధారపడి పని చేస్తుందని, మెదడులో ఏమాత్రం తేడా వచ్చినా కల్లోలంగా మారుతుందని శరీరం మొత్తం స్తంభించి పోతుందని కిమ్స్ హాస్పిటల్ డాక్టర్. సుమంత్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. మెదడులో వచ్చే కణితులు ఇంకా ప్రమాదం. ఈ సమస్య పట్ల జాగ్రత్తగా ఉండకపోతే చాలా ప్రమాదం. ప్రజలకు ఈ కణితులపై అవగాహన కల్పించేందుకు అంతర్జాతీయ ఆరోగ్య సంస్థ ఏటా జూన్ 8న వరల్డ్ బ్రెయిన్ ట్యూమర్ డే నిర్వహిస్తోందన్నారు. కర్నూలు ప్రాంతంలో ఇటీవల కాలంలో మెదడు కణితులు ప్రమాదాలు నమోదవుతున్నాయి. పొరుగు రాష్ట్రమైన కర్నాటకు చెందిన ప్రజలు కూడా కర్నూలుకి వస్తున్నారన్నారు. గతంలో బెంగళూరు, హైదరాబాద్ వంటి నగరాలకు వెళ్లవలిసి వచ్చేది. అయితే ఇప్పుడు మన కిమ్స్ కర్నూలులో అత్యాధునికి వైద్య పరికరాలు అందుబాటులో రావడం వల్ల మెదడులో వచ్చిన కణితులను తొలగించే వైద్యం సులభతరమైంది.

IN THE HONOURABLE COURT OF THE VII SPECIAL MAGISTRATE AT VISAKHAPATNAM.
CC 3270/2023

Between:
M/s ULTRA TECH CEMENT LTD
And:
G.MANOJKUMAR REDDY

NOTICE

To
G.Manoj Kumar Reddy, Prop. M/s Manoj Kumar Engineer Villas, Sut No 202, Nishan - E, Iqbal, Near Sudireddypalli, Nandikottur Road, Kurnool-518123 AP.

Please take notice that the above named Compliant has instituted the above case against you and the same stands posted to 12.6.2024 for your appearance, on that day at 10.30 am. You should appear before the aforesaid honourable court either in person or throught an advocate without fall, else the matter will be determined in your absence exparte.

Vivek Gupta,
Manne Bhanu Sabitha
Advocates, Visakhapatnam
Cell:7337547589